01ATP22F_01ATP22F.qxd 22-08-2024 PM 10:47 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 23 ఆగష్టు 2024 పేజీలు : 04


# చెప్పేందుకే నీతులు..పాటించరు పాలకులు..!

**- బస్టాండ్లలో అత్యవసరాలకు అవస్థలే - రూ. లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం**



యాడికి బస్టాండులో నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు



రాయలచెరువు బస్టాండులో మరుగునపడిన మరుగుదొడ్లకు ఏర్పాటు చేసిన సూచిక బోర్డు

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 22, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని మహాత్మాగాంధీ పిలుపునిచ్చారని, ప్రతి పౌరుడు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని అటు అధికారులు, ఇటు పాలకులు నీతులు చెబుతూ విస్తృత ప్రచారం చేస్తుంటారు. బాపూ దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వాలు వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లను నిర్మించి శుభ్రతకు పెద్దపీట వేయాలని రూ. లక్షలు వెచ్చించారు. అయితే నిర్వహణ లోపాలతో ఆ లక్ష్యం కాస్తా నీరుగారిపోతోంది.

ఃఃయాడికి మండలంలో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే యాడికి బస్టాండు, రాయలచెరువు బస్టాండుల్లో నిర్మించిన మరుగుదొడ్లు అటు అధికారుల చిత్తశుద్ధికి, ఇటు పాలకుల నిబద్ధతకు అద్దం పడుతున్నాయి. మండల కేంద్రమైన యాడికిలో దాతలు నిర్మించిన బస్ షెల్టర్ ప్రజలకు పెద్దదిక్కుగా మారింది గాని, ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్లు మరుగున పడిపోవడం విడ్డూరం. దాదాపు 15 గ్రామాల ప్రజలు తమ రాకపోకలు సాగించడానికి యాడికి బస్టాండు ప్రధాన కేంద్రంగా ఉంది. ఇక్కడ బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు ముఖ్యంగా మహిళా ప్రయాణికులు తమ అత్యవసరాలు తీర్చుకోవాలంటే ఆ అవస్థలు వర్ణనాతీతమని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లకు తాళాలు వేసి ప్రయోజనం లేకుండా చేశారు. రోజువారీ ప్రయాణాలే గాక యాడికి సంతకు కూడా వందలాది మంది వచ్చి వెళుతుంటారు. వీరు అత్యవసర పరిస్థితుల్లో బహిరంగ ప్రదేశాల్లోనే మూత్ర విసర్జన చేస్తూ స్వచ్ఛత లోపాలను ఎత్తి చూపుతున్నారు. బస్‌షెల్టర్‌కు ఎదురుగా నిర్మించిన మరుగుదొడ్లతో పాటు కుంటలో నిర్మించిన మరుగుదొడ్లను కూడా ఉపయోగంలోకి తెస్తే స్వచ్ఛతకు పెద్దపీట వేసినట్లు అవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఓ ప్రజా ప్రతినిధి ఈ సమస్యపై అధికారులతో వాగ్వాదానికి కూడా దిగడం శోచనీయం.

ఃఃఇక మండలంలో యాడికి తర్వాత అత్యంత రద్దీ ప్రాంతం రాయలచెరువు. దాదాపు 12 గ్రామాల ప్రజలు రాయలచెరువు నుంచి బెంగళూరు, హైదరాబాద్, కర్నూలు, మంత్రాలయం, చెన్నై, తిరుపతి, నెల్లూరు వంటి నగరాలకు ప్రయాణిస్తుంటారు. ఎనిమిదేళ్ల కిందట ప్రభుత్వం ఇక్కడి బస్టాండు పక్కన ప్రయాణీకుల అవసరార్థం రూ. లక్షలు వెచ్చించి మరుగుదొడ్లను నిర్మించింది. అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యంతో అప్పటి నుంచి ఈ మరుగుదొడ్లు దిష్టిబొమ్మల్లా మారిపోయాయి. సదరు మరుగుదొడ్ల ముంగిట స్థలం ఆక్రమణలకు గురికావడం, అప్పటి వరకు నిద్రనటిస్తున్న అధికారులు కోర్టు మెట్లక్కడం, ప్రజా ప్రయోజనం అటకెక్కడం వరుసగా జరిగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వ నిధులు ఖర్చు పెట్టినందుకు నిదర్శనంగా అక్కడ మరగుదొడ్లు ఉన్నట్లు ఓ సూచిక బోర్డును ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇది కూడా నిరుపయోగమే అనుకున్న అధికారులు ఇటీవల ఆ సూచిక బోర్డును కూడా తొలగించి తమ చిత్తశుద్ధిని చాటుకున్నారు. బస్‌షెల్టర్‌కు ఎదురుగా ఉన్న ప్రయివేటు స్థలంలోనే అత్యంత ఇబ్బంది కరంగా మహిళలు, పురుషులు అత్యవసరాలు తీర్చుకోవాల్సిన దుస్థితిని అధికారులు కల్పిస్తున్నారు. ఇంత ఏహ్యామైన పరిస్థితులున్నప్పటికీ ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకొని రాకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యాడికి, రాయలచెరువు పంచాయతీ కార్యదర్శులతో పాటు ఈఓఆర్డీ, ఎంపీడీవోలు బస్టాండ్లలోని మరుగుదొడ్ల వినియోగానికి చొరవ చూపాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.

# పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే.. తప్పేంటి

**- వ్యవస్థలనే బెదిరించేలా వ్యవహరిస్తున్న టిడిపి నేతలు - వైసీపీ శ్రేణులపై దాడులు చేస్తే ప్రతిఘటిస్తాం..**

**- వైసీపీ ముఖ్యనేతలు ఎస్పీని కలిసి జిల్లాలో శాంతిభద్రతలపై ఫిర్యాదు**



ఎస్పిని కలిసి వస్తున్న వైసీపీ ముఖ్య నేతలు



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే.. దాడులకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గానికి వెళ్తే తప్పేంటని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులపై తాడిపత్రిలో ఇటీవల జరిగిన ఘటనలపై జిల్లా ఎస్పీ జగదీష్‌ను వైసీపీ ముఖ్య నేతలు కలిసి వివరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శంకర్‌నారాయణ, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డిలు గురువారం కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై దాడికి యత్నించడమే కాకుండా వైసీపీ నేత నివాసంపై జరిగిన దాడులను, ఆస్తుల ధ్వంసాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి నేతలు అప్రజాస్వామికంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసు కోవడమే కాకుండా వైసీపీ నేతలకు రక్షణ కల్పించాలని ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిపై ఎస్పీతో వారు చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ అనుమతితో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లా రన్నారు. అయితే తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే వెళ్లేందుకు అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. తాడిపత్రిలో వైసీపీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని, వైసీపీ శ్రేణులపైనే దాడులు చేసి తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో వ్యవస్థలకు రక్షణ లేకుండా పోతోందని ఒక మాజీ ఎమ్మెల్యేకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని చంద్ర బాబునాయుడు మాట్లాడుతున్నారని 1995 నాటి పరిస్థితులు అంటే జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి ఘోరంగా ఉండేదని, తిరిగి అలాంటి పరిస్థితులను తీసుకొస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతుల్లో పోరాడుతామని శాంతి భద్రతలు శాంతియుతంగా తమ ప్రయత్నం చేస్తున్నామని వైసీపీ నేతలకు రక్షణ లేకుంటే తామే రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఉండే పరిస్థితి కల్పించాలని లేదంటే తామే తాడిపత్రికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కేవలం అధికార పార్టీకి సమయం ఇవ్వాలన్న భావనతోనే తాము ఉన్నామని అయితే టిడిపి నేతలు దీనిని అలుసుగా తీసుకుంటే తాము కూడా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి శంకర్‌నారాయణ మా ట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ప్రజల నుంచి హామీల దృష్టిని మళ్లించేందుకే శాంతి భద్రతల సమస్యను ఉత్పన్నం చేస్తున్నారని విమర్శించారు. తాడిపత్రిలో జేసి ప్రభాకర్‌రెడ్డి రౌడీ ఇజాన్ని పోలీసులు అడ్డుకోలేరా అని ఆయన ప్రశ్నించారు. మాజీ ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో, జిల్లాలో ప్రశాంత వాతావరణ ఉండేదన్నారు. నేడు మూడు నెలల కూటమి పాలనలో దౌర్జన్యాలు, కక్ష సాధింపు రాజకీయాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. పోలీసులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు సజావుగా నిర్వహించుకునే పరిస్థితి పోలీసు వ్యవస్థ కల్పించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రిలో జేసి ప్రభాకర్‌రెడ్డి అరాచకాలు ఎక్కువయ్యా యన్నారు. పోలీసు ఉన్నతాధికారులనే ప్రభాకర్‌రెడ్డి బహిరంగంగానే బెదిరిస్తున్నారని అసభ్యంగా దూషిస్తున్నారని, తద్వారా ఉన్నతాధికారులను మాట్లాడితే ఏమీ చేయలేకపోయారంటూ కింది స్థాయి సిబ్బందిని తన గుప్పెట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తనను తాడిపత్రిలోకి రానివ్వనంటూ బహిరంగంగానే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాకన్నా మీ పని తీరు బాగుందని నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవిని వదులుకుంటా..

**- వైకాపా ఎమ్మెల్యేలకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే రాజు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ప్రజా క్షేత్రంలో సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించడంలో నాకన్నా మీ పనితీరు బాగుందని నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవినైన వదులుకుంటానని వైకాపా పార్టీ 11 మంది ఎమ్మెల్యేలకు ఎమ్మెల్యే రాజు సవాల్ విసిరారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని రోడ్లు భవనాల విశ్రాంతి గృహ ఆవరణంలో పాలక ఎమ్మెల్యేలపై ఆయన విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష వైకాపా 11 మంది ఎమ్మెల్యేల పనితీరు తన పనితీరుపై బేరేజు వేసుకుంటూ ప్రశ్నలతో హోరెత్తించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి అనతి కాలంలోనే నేను ప్రాతినధ్యం వహిస్తున్న మడకశిర నియోజకవర్గంలో చేసిన కార్యక్రమాలు ప్రజలతో కేటాయించిన సమయం సమస్యల పరిష్కారం కోసం నేను చేసిన పనిని వైకాపా 11 మంది ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాలలో నాకన్నా ఒక గంట ఎక్కువ సమయం వెచ్చించడం సమస్యలను పరిష్కరించడం ప్రజల మదిని చూరగొన్నామని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఆయన పేర్కొన్నారు. మహిళలపై దీంతోపాటు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులలో నాపై ఉన్నాయంటూ వైకాపా పార్టీ సొంత పత్రికలో సత్యదూర వార్తలు రాయడం ఎంత వరకు సమంజసమని ఆయన మండి పడ్డారు. నాపై అనవసరంగా తప్పుడు రాతలు రాసిన ప్రముఖ పత్రికకు త్వరలోనే న్యాయవాదుల ద్వారా వారికి నోటీసులు అందిస్తామని ధ్వజమెత్తారు. ఈ పత్రిక కూటమి ప్రభుత్వంపై బురదజల్లే యత్నంలో భాగంగా అవినీతి, అసత్య పత్రిక అబద్దాలను, అసత్యాలను వైకాపా పార్టీ అధికారం కోల్పోవడంతో అసత్యాలను ప్రజలను మభ్య పెట్టే ధోరణితోనే పుట్టుకే అవినీతి కూరుపుతో పుట్టిదని వ్యంగస్త్రాలు సందించారు. నాపై నిందారోపణలు తనకే మాత్రం సంబంధం లేని మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని ఆ పత్రిక ఉన్నాయంటూ బురద జల్లే విధంగా రాసిన కారు కూతలను రుజువు చేస్తే తాను నైతిక బాధ్యత వహించి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని మీరు రాసిన అసత్య ప్రచారాలు చేస్తున్నది నిజమైతే మీ పత్రికను, ఛానల్‌ను మూసివేస్తారా అంటూ ప్రతిపక్ష నేతజగన్‌కు సవాల్ విసిరారు. అనంతరం తనపై రాసిన కారుకూతలను ఆ పారీ టశ్రేణులతో కూడి నిరసిస్తూ ఆగ్రహ వేషాలతో అంబేద్కర్ కూడలిలో పత్రికలను దగ్గం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు భక్తర్, కళ్లుమరి సర్పంచు నాగరాజు, కౌన్సిలర్ ఉమాశంకర్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, గుండుమల కిష్టప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల రీ వెరిఫికేషన్‌తో అక్రమార్కుల గుండెల్లో గుబులు

**- ఫ్రీ హోల్డ్ రైతుల భూములపై విచారణ చేపట్టిన సిసిఎల్‌ఏ అధికారులు**

**- అక్రమాలు బయటకు వస్తాయని గుటకలు మింగుతున్న రెవెన్యూ సిబ్బంది**



రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**ధర్మవరం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములపై యాజమాన్యపు హక్కులను కల్పిస్తూ అప్పటి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ ఆప్షన్ భూములకు చట్ట సవరణ నిర్వహించి రిజిస్ట్రేషన్లు చేయించుకునే వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వం ఈ ఫ్రీ హోల్డ్ ఆప్షన్ ప్రారంభించగానే అప్పట్లో అక్రమార్కుల ఆగడాలను అవధులు లేకుండా పోయాయి. వంకలు, వాగులు, పోరంబోకు స్థలాలను ఫ్రీ హోల్డ్ ఆప్షన్ ద్వారా తమ కైవసం చేసుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేయడమే కాకుండా అప్పటి రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ సైతం చేసుకున్నారు. అప్పటి ప్రభుత్వ అధికారుల పనితీరుపై అనేక విమర్శలు రావడంతోపాటు అవినీతి తారా స్థాయికి చేరిందని ఆరోపణలు అధికంగా ఉండటంతో ఫిర్యాదులు అందిన మండలాలలో ఈ ఫ్రీ హోల్డ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న సర్వే నెంబర్‌లపై విచారణ నిర్వహించాలని అమరావతి సిసిఎల్‌ఏ నుంచి ఇద్దరు ప్రత్యేక అధికారులను జిల్లాకు పంపినట్లు విశ్వనీయ సమాచారం. దీంతో అప్రమత్తమైన జిల్లా కలెక్టర్, జాయింట్ క లెక్టర్ కూడా రెవెన్యూ సిబ్బందికి ఆదేశా లు జారీ చేయడమే కాకుండా ఆయా తహశీల్దార్ కార్యాలయాలకు చేరుకుని విచారణ చేపట్టారు. దీంతో గత ప్రభుత్వ హయాంలో పని చేసిన రెవెన్యూ అధికారులకు ఈ విచారణతో భయం పట్టుకుంది. అప్పటి అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఫ్రీ హోల్డ్ ఆప్షన్ ద్వారా ప్రభుత్వ భూములను అక్ర మంగా పట్టాలు ఇవ్వడమే కాకుండా, రిజిస్ట్రేషన్లుకూడా చేసుకునే వెసులు బాటు కల్పించడం ప్రస్తుతం తమ ఉద్యోగాలకే ఎసరు పడే విధంగా ఉందని గుటకలు మింగుతున్నారు. అప్పట్లో అధికార పార్టీ నాయకులకు సహకరించిన కొందరు విఆర్ ఓలు ఇప్పటికే తమ బదిలీల ప్రయత్నాలు ఫలించడంతో అర్జీలు పట్టుకొని కలెక్టర్ కార్యాలయం ప్రదక్షిణలు చేస్తున్నారు. అంతేకా కుండా అధికార పార్టీ అండదండలతో పట్టాదారు పాసుపుస్తకాలు పొంది రిజి స్ట్రేషన్లు చేసుకున్న అక్రమార్కుల గుండెల్లో గుబులు ప్రారంభమైంది. ఇప్పటికే విచారణ నిర్వహించిన బత్తలపల్లి మండలంలో దాదాపు 60కిపైగా ఇలాంటి అక్రమ కేసులు అధికారుల గుర్తించినట్లు రెవె న్యూ అధికారులు చెవులు కొరు క్కుంటున్నారు. మిగిలిన మం డలాల్లో సైతం ఈ విచారణ నిర్వహించడమే కాకుండా అక్ర మాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులు, అక్రమార్కులపై ప్రభుత్వం గట్టి చర్యలు చేపడు తుందని చెబు తున్నారు. ధర్మ వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి అక్రమ వన్ బి లు, పాస్ బుక్కులు పొందిన ప్రబుద్దులు అధికారం ఉంది కదా అని అక్రమంగా రిజిస్ట్రేషన్లు కూడా చేసుకుని తాము బయట పడ్డామని ఇన్ని రోజులు సంతోషంలో మునిగి పోయారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గతంలో జరిగిన అక్రమాలపై విచారణలు జరిపించడమే కాకుండా అక్రమాలకు పాల్పడిన వారిపై, రెవెన్యూ సిబ్బందిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తుండడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రత్యేకించి ధర్మవరం నియోజకవర్గంలో గత శాసనస భ్యుని అనుచరులు, కొందరు ఇలాంటి అక్రమాలు అధికంగా చేశారని ఆరో పణలు రావడంతో అమరావతి సిసిఎల్ ఏ కార్యాలయం నుంచి రెవెన్యూ సిబ్బంది తనిఖీల నిమిత్తం ధర్మవరం నియోజక వర్గానికి చేరుకున్నట్టు రెవె న్యూ అధికారుల విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. బత్తలపల్లి మండలంలో గతంలో పని చేసిన ఓ మహిళా తహశీల్దారు పై రాజకీయ ఒత్తిడి తీసుకువచ్చి చెన్నై హైవే ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను పట్టా దారుపాసు బుక్కులు, వన్ బిలు పొందడమే కాకుండా రిజి స్ట్రేషన్ కూడా చేసుకొని అమ్మి సొమ్ము చేసుకున్న అక్రమార్కులు అధికారుల విచారణతో తాము ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో గుటకలు మింగుతున్నారు. అధికారుల విచారణలో ఈ అక్ర మాలన్నీ బయట పడితే ఎటువంటి చర్యలు తీసుకుంటారోనని ఆలోచనలో పడ్డారు.

# గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

**- ప్రతి నీటి బొట్టుని వృధా కాకుండా నిలువరిద్దాం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విజయవంతం చేయాలని, ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఆపుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయం నుండి ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న గ్రామసభలకు సంబంధించి జిల్లాలోని సంబంధిత అధికారులు సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ అన్ని మండలాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభలను ఆయా మండల ప్రత్యేక అధికారులు విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టుకొమ్మలు గ్రామాలే అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభల ద్వారా గ్రామాల్లో అవసరాలు గుర్తించడం అందుకు తగ్గ అభివృద్ధి పనులు నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామస్తుల సమక్షంలో గ్రామసభల్లో ఆమోదించడం జరుగుతుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు ప్రణాళికా ప్రకియను రూపొందించేందుకు గ్రామ సర్పంచు అధ్యక్షతన ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం రూపొందించిన ఈఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటోలు, వీడియోలు, సంబంధిత మినిట్స్ నోట్ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పించుకునే ఉద్దేశ్యంతో గ్రామంలో ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పనిని కల్పించడంపై గ్రామసభలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి కుళాయిలు కనెక్షన్లు, ప్రతి ఇంటికి తాగునీటి సరఫరాలో ఎక్కడా కూడా అంతరాయం లేకుండా పనులు చేపట్టాలని, ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్, కరెంట్ కనెక్షన్, మరుగుదొడ్లు సదుపాయాలు, డ్రైనేజి కాలువలు, వీధిదీపాలు, సిసి రోడ్లు, సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, ఆసుపత్రి సదుపాయాలను కల్పించేలా చూడాల్సి వుందన్నారు. నీటిని భవిష్యత్తు తరాలకు కూడా అందేలా పొదుపు చేసుకోవడానికి వర్షం నుండి ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకునే విధంగా చెక్‌డ్యాంలు, చెరువు మరమ్మతు పనులు చేపట్టే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామసభలకు మండల స్థాయి అధికారిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించాలని ఆదేశించారు. ఈ గ్రామసభలు ప్రజలు ఎక్కువ మంది వచ్చే విధంగా వారి గ్రామ అవసరాలు, గ్రామసభలో తెలియచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామ ప్రజలే సమిష్టిగా ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, జెడ్‌పి సిఇఒ ఓబులమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్, పశుసంవర్ధశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, ఇతర జిల్లా అధికారులు, మండల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ త్రవ్వకాలు,రవాణ కట్టడికి ప్రత్యేక అధికారిగా జెసి అభిషేక్‌కుమార్

**-ఫిర్యాదులకై ప్రత్యేక కంట్రోల్‌రూమ్**

**-జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయిజిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణకట్టడికై జాయింట్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలియజేశారు. గురువారం జిల్లాలో ఉచిత ఇసుక కార్యాకలాపాల అమలుపై లైన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి వి.రత్న, అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణు, ఇన్‌చార్జ డిఆర్‌ఓ భాగ్యరేఖ, జిల్లా మైన్స్ అధికారి రామ్మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాల్డఉతూ, ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణ వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇసుక బుకింగ్ కోసం ప్రస్తుతం జిల్లాలో సిసి రేవు, ఉప్పలపాడు గ్రామాలకు గ్రామ సచివాలయాలలో కౌంటర్లు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవలని డిపిఓను ఆదేశించారు. జిల్లాలో ఇసుక సరఫరాలో ఫిర్యాదులు, అక్రమ త్రవ్వకాలు, రవాణ కట్టడికి టోల్ ఫ్రీ నెంబర్ 18004256041 నెంబర్ ద్వారా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐవిఆర్‌ఎస్ విధానం ద్వారా ఉచిత ఇసుక విధానం ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ఇసుక రవాణ చార్జీలను నోటిఫై చేయాలని, రెవెన్యూ, రవాణ, పోలీస్, మైనింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. స్టాక్‌పాయింట్ల వద్ద రద్దీని నివారించాలని రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుకింగ్ ఇన్వాయిస్ లేకుండా లారీలు స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్లకుండా కట్టడి చేయాలని, అందుకు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి కేటగిరి వాహనంలో కిలో మీటర్లుకు మెట్రిక్ టన్నుకు రవాణా చార్జీలు ఖరారుచేయాలని, ఇసుక రవాణ చార్జీలు వినియోగదారునికి భారం కాకుండా చూడాలనినోటిఫై చేసిన ఇసుక రవాణధరలకంటే ఎక్కువ వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌టివోకరుణసాగర్ రెడ్డి, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని సమస్యను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురండి

## - ఎమ్మెల్యే సురేంద్రబాబు


ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఆగ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కార్యాలయంలో సమస్య ఏమిటనేది వినతిపత్రం రూపంలో ఇవ్వాలని ప్రతి గ్రామ నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు.

# రెండో రోజు న్యాక్ బృందం ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం


మాట్లాడుతున్న న్యాక్ బృందం నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

స్థానిక ళ్యాణదుర్గంలోని ఎస్వఇజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ బృందం రెండోరోజు పరిశీలించింది. కళాశాలకు నాక్ గ్రేడ్ నిర్ణయించడానికి, నియమించిన త్రిసభ్య కమిటీ, నాక్ చైర్‌పర్సన్‌గా ఆచార్య లింబాద్రి, మెంబర్ కోఆర్డినేటర్‌గా ఆచార్య బుడిన్‌గోాయి, ఆచార్య శ్రీ ప్రభు చప్కే బృందం గురువారం కళాశాలలోని వివిధ విభాగాలను ముఖ్యంగా క్రీడా రంగము, జాతీయ సేవా పథకం, జవహర్ నాలెడ్జి సెంటర్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎకోక్లబ్, బోటానికల్ గార్డెన్ పరిశీలించారు. కళాశాలలోని మౌలిక వసతులపట్ల సంతృప్తి వ్యక్త పరుస్తూ, కళాశాల మరింత అభివృద్ధి కోసం అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. చివరగా సాయంత్రం 5 గంటలకు ఎగ్జిట్ మీటింగ్ నిర్వహించి రెండు రోజుల పర్యటనను ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జయరామిరెడ్డి న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యనాగిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, పౌర సంబంధాల అధికారి (పిఆర్ఓ) డాక్టర్ శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలలో ప్రయోజనాలు పొందాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి

**కంబదూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ఉద్యాన శాఖ తరపున ప్రభుత్వం అమలు చేసే రాయితీలు ప్రయోజనాలు, పథకాల క్రాప్ ఇన్సురెన్స్, పంట నష్ట పరిహారం పొందాలంటే ప్రతి ఒక్క రైతు కూడా రైతు సేవా కేంద్రంలో ఉద్యాన పంటలను సెప్టెంబర్ 15లోగా ఈ పంట నమోదు చేసుకోవాలని కంబదూరు మండల ఉద్యాన శాఖ అధికారి గౌసియా బి ఒక ప్రకటనలో తెలియజేశారు. అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో పథకాలను 40 నుంచి 50 శాతం రాయితీతో అందిస్తున్నారని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రం సిబ్బందిని వారు సంప్రదించాలని సూచించారు. దానిమ్మ పంటకు ఆంటీ బర్డ్ నెట్ కింద 33000 రూపాయలు పంట కోత అనంతరం అందిస్తామని తెలిపారు. ప్యాక్‌హౌస్ నిర్మాణం, నీటి కుంటలు క ఆవలసిన రైతులు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర ఉద్యాన పంటలకు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రైతులకు అందిస్తామని తెలియజేశారు.

# చెప్పారంటే.. చేస్తారంతే..

## - ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అనుంపల్లి గ్రామ ప్రజల కల నేటితో సాకారం - నిన్న కల్వర్టు ధ్వంసం..నేడు పనులు ప్రారంభం

**శెట్టూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త**


పనులను నిర్వహిస్తున్న దృశ్యం

అభివృద్ధి అంటే మొదటిగా కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు గుర్తుకు వచ్చేది ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎందుకంటే అనంతపురం జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఏదంటే టక్కున గుర్తుకు వచ్చేది కళ్యాణదుర్గమే. అయతే గతంలో ఎంతో మంది ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలు మంత్రులుగా వచ్చారు కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి దోచుకోవడం దాచుకోవడం అన్న చందంగా పరిపాలించారు. అయితే ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అభివృద్ధే నా ధ్యేయమని ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తి అవసరమున్న ప్రతి గ్రామానికి వెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందించి పరిపాలన సాగిస్తున్నారు. అందుకు ప్రధాన నిదర్శనం శెట్టూరు మండల పరిధిలోని అనుంపల్లి గ్రామంలో భారీ వర్షానికి ధ్వంసమైన కల్వర్టు చూడటానికి తక్షణమే గ్రామానికి చేరుకుని ఆ గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టి ఆ గ్రామ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తమదైన ముద్ర వేసుకొని నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రతి అడుగులో మేము కూడా బాగమవుతామని ఆ గ్రామ ప్రజలు తెలిపారు.

# మండలంలో నేడే గ్రామ సభలు

**కంబదూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని పంచాయితీల్లో ఏపి ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ మద్దిలేటి, ఎంపిడిఓ సాల్మన్ మీడియాకు తెలిపారు. ఉపాధిహామీ పథకంలో చేపట్టవలసిన పనుల ఆమోదం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్పారు. గ్రామ సభల ద్వావరా గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం సిఫార్సులు పరిగణలోకి తీసుకొని అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని వారు వెల్లడించారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

**గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

పట్టణంలోని విరూపాక్షిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగుళూరుకు చెందిన కంటి ఆసుపత్రి వారు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి బెంగుళూరులో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని స్థానిక లయన్స్‌క్లబ్ గవర్నర్ విరూపాక్షిరెడ్డి, గుత్తిశాఖ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికిందర్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

# పిఎం సూర్య ఘర్ యోజన సక్సెస్ చేయండి

## - ఎల్‌సి ప్రమాదాలు జరిగితే సస్పెండ్ చేస్తా - డివిజన్ సదస్సులో ఎస్ఇ సంపత్‌కుమార్



ప్రసంగిస్తున్న ఎస్ఇ సంపత్‌కుమార్, చిత్రంలో ఇఇ భూపతి , వివరాలు వెల్లడిస్తున్న ఇఇ భూపతి


హాజరైన ఎడిలు, ఎఇలు, ఇతర ఉద్యోగులు

**హిందూపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన, సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సంపత్‌కుమార్ సంబంధిత ఉద్యోగులకు పిలుపునిచ్చారు. హిందూపురం డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి నేతృత్వంలో గురువారం స్థానిక ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో డివిజన్ స్థాయి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎస్ఇగా బాధ్యతలు తీసుకున్న తరువాత తొలిసారి సంపత్‌కుమార్ హిందూపురానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో ఏజెన్సీల సహకారంతో భారీ సబ్సిడీపై సోలార్ పవర్ మినీ ప్లాంట్లను వినియోగదారులు తమ నివాసాలు లేదా ఖాళీ జాగాల్లో ఏర్పాటు చేసుకుని విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత మీదేనన్నారు. తాను ఇక్కడడిఇగా పనిచేసినప్పుడు మీడియా ప్రతినిధులు వినియోగదారుల సమస్యలను వెలికితీయడంలో ఎంతో సహకరించారని ఇప్పుడున్న అధికారులు కూడా వారి సహకారం తీసుకోవాలని సూచించారు. వినియోగదారునిపై మనం ఆధారపడ్డాం అనే విషయం కరువరాదని ముఖ్యంగా రైతుకు ఎలాంటి సమస్య వచ్చినా సత్వర పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. పాజిటీవ్ దృక్పథంతో పనిచేస్తే ఫలితాలు వస్తాయన్నారు. తాను తెలంగాణ రాష్ట్రంలో అదిలాబాద్ జిల్లా సూపరింటెండెంట్‌గా పనిచేసినప్పుడు17వ స్థానంలో వున్న ఆజిల్లా తానుఎస్ఇగా వెళ్లాక ఏడాదిలోనే తెలంగాణలో మొదటి స్థానం సాధించిందని కారణం పాజిటీవ్ పనితీరన్నారు. అధిక లోడ్లతో ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల ట్రిప్ అయ్యాయి అన్న ఫిర్యాదులు రాకూడదన్నారు. నెల తరువాత ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు కావాలంటే అన్నితాను మంజూరు చేస్తానని ఓవర్ లోడ్ ఎక్కడ వుండకూదన్నారు. ఎస్‌సిలు తీసుకోవడం నిర్లక్ష్య ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే కారకులైన ఉద్యోగులను సస్పెండ్ చేస్తాననిహెచ్చరించారు. క్షమించేప్రసక్తే లేదన్నారు. సమాజంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి మాట్లాడుతూ వినియోగదారులనువిద్యుత్ ఉత్పత్తి దారులగాచేసే పథకం పిఎం సూర్యఘర్ యోజన అన్నారు.తాను ఇక్కడడిఇగా బాధ్యతలు తీసుకున్నప్పుడు 63 కోట్లు వున్న డివిజన్ ఆదాయాన్ని ఇప్పుడు 130కోట్లకు పైగా పెరిగి ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిస్థానంలో హిందూపురం డివిజన్ నిలిచిందన్నారు. అందరిసహకారంతో ఇది సాధ్యమైందన్నారు. సూర్య ఘర్ యోజన పథకం కూడా సక్సెస్ చేసి మరోసారి ఏపిలో హిందూపురం డివిజన్ మొదటి స్థానం సాధించేలా కృషి చేద్దామని భూపతి పిలుపునిచ్చారు. వినియోగదారుల ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాఫ్ గ్రూపులను క్రియేట్ చేశామని వివరించారు. ఈ సమావేశంలో సోలార్ రూఫ్ టాప్ ఏజెన్సీ నిర్వాహకులు మిత్ర ఓబులేసు, హిందూపురం, పెనుకొండ, మడకశిర ఏడిలు, ఎఇలు, లైన్‌మెన్లు, షిఫ్ట్ ఆపరేటర్లు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేకల కాపరి హత్య కేసు నిందితుడు అరెస్ట్

## - కర్చీఫ్‌తో గొంతు బిగించి ఘాతుకం
## - 48 గంటల్లో ఛేదించిన పోలీసులు


నిందితుని అరెస్ట్ వెల్లడిస్తున్న పోలీసులు

**హిందూపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మేకల కాపరి జయమ్మ హత్య కేసులో 48 గంటలలోపే నిందితున్ని పోలీసులు పట్టుకుని కేసును ఛేదించారు. గురువారం స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం కొత్తగా హిందూపురం డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌తో పాటు ఈకేసును విచారించిన ఇన్‌చార్జ్‌పెనుకొండ డిఎస్పిశ్రీనివాసులు మాట్లాడారు. హిందూపురంఅర్బన్ పోలీసుస్టేషన్ సిఐ ఆంజనేయులు, చిలమత్తూరు ఎస్ఐ మునీర్‌అహ్మద్, సిబ్బంది కేసును ఛేదించారన్నారు. సోమందేపల్లి మండలం ఈదులబల్లాపురం చెందిన గుంటూరు షెల్పులు, మేకల కాపరిగా పనిచేసే హరి (25) ఎలాగైనా ధనం సంపాదించాలన్న దురాశతో గొర్రెలు, మేకలు కాసే ఒంటరిమహిళలను టార్గెట్‌చేసి హత్య చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ క్రమంలో 15రోజుల కింద రాచపల్లి తదితర ప్రాంతాల్లో మేకల కాపరుల కోసంఅన్వేషించి ఒంటరిగాకనిపించిన జయమ్మతో పరిచయం చేసుకున్నాడు. మంచిగా నటిస్తూ ఈ నెల 19న మరల పంట పొలాల్లో ఆమెను మాటల్లో దించి వెనుకవైపు నుండి అకస్మాత్తుగా గొంతుకు తన కర్చీఫ్‌తో బిగించి ఊపిరాడకుండా చంపేశాడు. కొంత పెనుగులాడుతున్న సమయంలో ఆమె వద్ద వున్న టవల్‌తో ఆమె రెండు చేతులు కట్టి వేశాడు. చనిపోయాక ఆమెకు సంబంధించిన 26 మేకలను తరలిస్తున్న సమయంలో కొన్ని మేకలు పారిపోగా అంతకుముందే సిద్ధంగా వుంచిన బొలెరో వాహనంలో 13 మేకలను తరలించినట్లు పోలీసులు తెలిపారు. సిసి ఫుటేజి, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నిందితున్ని అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుని నుండి 13 మేకలు, ఒక మోటర్‌సైకిల్, సెల్‌ఫోన్, బొలెరో వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతురాలి కొడుకు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని నిందితున్ని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. కాగా 48 గంటల్లోనే మహిళ హత్య కేసు నిందితున్ని పట్టుకోవడంపై ఎస్‌పి రత్న ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్‌నాయుడు, కరీం, జనార్థన్ పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం పరిశీలన

**లేపాక్షి, ఆగస్టు 22 ప్రభాతవార్త**


ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దార్

మండల పరిధిలోని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ సమ్మరి రివిజన్)-2025లో భాగంగా బూత్ లెవల్ అధికారులు హౌస్ టు హౌస్ సర్వేను పోలింగ్ స్టేషన్-201 మైదుగోళంను సందర్శించారు. ఇందులో భాగంగా మైదుగోళం గ్రామంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహాశీల్దార్ సౌజన్యలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఒలకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఒ కరుణాకర్, సూపర్‌వైజర్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# టౌన్‌బ్యాంకులో ఏటిఎం ప్రారంభం

**గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని కో ఆపరేటీవ్ టౌన్ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం ఏటిఎంను ప్రారంభించారు. బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్, వైస్ చర్మన్ రామ్మోహన్‌లు ఏటిఎంను ప్రారంభించారు. బ్యాంకు ఖాతా దారులు లావాదేవీల నిమిత్తం ఈ ఏటిఎంను సద్వినియోగం చేసుకోవాలని వారుకోరారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిఇఒ మహేశ్వరప్రసాద్, డైరెక్టర్లునాగరాజు,కృష్ణ,జక్కావీరన్న, మధుసూదన్‌గుప్తా, వెంకటేష్, బాబు, దాదా, ఖాజా, రంగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


ఎటిఎంను ప్రారంభిస్తున్న దృశ్యం

# వీల్‌చైర్లు పంపిణీ


వికలాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేసిన దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో దాత కుమార్ సహ కారంతో దివ్యాంగ పిల్లలు నరేంద్ర, బాబులకు వీల్‌చైర్లను ఎంఇఒ నాగరాజు చేతులు మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో దివ్యాంగ పిల్లలకు వీల్‌చైర్లు అందచేయడం హర్షనీయమన్నారు. ఇలాంటి సహకారం మరింత మందికి అందచేయడం అవసరం ఎంతైనా వుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌పిలు నరసమ్మ, హర్షిణి, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం విక్రేతలు అరెస్ట్

**గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త**


మద్యం సీజ్ చేసిన దృశ్యం

పట్టణ శివారులోని బాచుపల్లి వద్ద బాటసుం కులమ్మ దేవాలయం సమీపంలో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి రెండు దుకాణాల్లో రామ్మో హన్, మునీంద్రలు అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నా రు. ఈ దాడుల్లో ఎస్ఐ నబీరసూల్, సిబ్బంది పాల్గొన్నారు.

# కలకత్తా ఘటనపై కదం తొక్కిన నారీమణులు


భారీ ఎత్తున మహిళలు ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

కలకత్తాలో వైద్యురాలు మౌమితను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన సంఘటనపై గురువారం పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో నారీమణులు కదంతొక్కారు. నినాదాలతో హోరెత్తించాచు. గుత్తి వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జెఎసి ఐక్యకార్యాచరణ సమితి ర్యాలీ నిర్వహించారు. ఇంజనీరింగ్ విద్యార్థినిలు, ఇంటర్, డిగ్రీ విద్యార్థినిలు, న్యాయవాదులు, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, ప్రజాసంఘాలు, అంగన్‌వాడివర్కర్లు, టిడిపి, వైసిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం, డ్వాక్రా మహిళలు వేలసంఖ్యలో న్యాయం కోసం ప్లకార్డులతో ప్రదర్శన గావించారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుండి గాంధీసర్కిల్, సిఎస్ఐ చర్చి, ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా రాజీవ్ సర్కిల్ వరకు 3 కిలోమీటర్ల మేర ప్రదర్శన చేశారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద భారీ మానవహారం నిర్వహించారు. గాయకులు తమ గేయాలతో ప్రజలను చైతన్యపరిచారు. హత్య చేసిన పిమ్మట ఆత్మహత్యగా చిత్రీకరించారని మహిళలకు రక్షణ కరువైందని వాటిని నివారించేందుకు కఠినమైన చట్టాలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేసి దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఎఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వరదరాజు దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**డి.హీరేహాళ్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**


స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎం.వన్నూరుస్వామి తదితరులు...

మండల పరిధిలోని కొత్త హడగిలి గ్రామం వద్ద ఉన్న కెంచప్ప కొండలో వెలసిన శ్రీ వరద రాజు దేవస్థానంలో గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైయస్‌ఆర్‌సిపి మండల కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి తదితరులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బళ్ళారి లింగారెడ్డి, నడపన్న, గొడిశెలపల్లి వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యక్రమాల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప...


నూతన వధూవరులతో వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి...

**డి.హీరేహాళ్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**


మానవిత ఎంటర్‌ప్రైజెస్ ఓపెనింగ్ కార్యక్రమంలో బండి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివిధ శుభకార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు అందించారు. గురువారం ఆయన ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు, మిత్రులతో కలిసి గుమ్మనూరు యశోద ఓబుళపతి దంపతుల ఆహ్వానం మేరకు బళ్లారి పట్టణంలోని కెఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు సాయి గీత ప్రదీప్‌కుమార్‌లను ఆశీర్వదించారు. అనంతరం కర్ణాటక మొలకాల్మూరు పట్టణంలో ఎన్.సోమనాథ దంపతుల ఆహ్వానం మేరకు మానవిత ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి వ్యాపార అభివృద్ధి లాభాల బాటున నడవాలని యజమానిని ఆశీర్వదించారు. అనంతరం రాయదుర్గం పట్టణం పైతోట కమలమ్మ ఓబుళేష్ దంపతుల పిలుపుమేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి అతిత్యం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ దాంపత్య జీవితం కలకాలం హాయిగా సాగిపోవాలని, ఎలాంటి కలహాలకు తావివ్వకుండా సుఖ సంతోషాలతో జీవనం సాధించాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బోయ వెంకటేశులు, సిద్దలింగప్ప, తిప్పేస్వామి, రుద్ర, మధు, మిత్రులు రైల్వే ఏఎస్సై రామాంజినేయులు, విశ్రాతి ఉద్యోగి గొల్ల గోపాల్ ఉన్నారు.

# మరుగుదొడ్ల చిత్రాలను తీసే బాధ్యత నుంచి మాకు మినహాయింపు ఇవ్వండి

**కణేకల్లు, ఆగస్టు 22 ప్రభాతవార్త:**


ఎంపిడిఓకు వినతిపత్రం అందిస్తున్న సచివాలయ సిబ్బంది..

పాఠశాలలో మరుగుదొడ్ల చిత్రాలను తీసి అప్లోడ్ చేసే బాధ్యతను తమకు అనగా సంక్షేమ మరియు విద్యా సహాయకులకు మినహాయింపు ఇవ్వాల్సిందిగా ఎంపిడిఓ పిడి శ్రీనివాస రావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న మాకు అదనపు బాధ్యతలు చేయడం అదనపు భారంగా ఉంటుందన్నారు. కావున ఈ మరుగుదొడ్డి ఫోటోలు తీసే బాధ్యత నుంచి మరియు ఇతర డిపార్ట్మెంట్ పనుల నుంచి సంక్షోమ మరియు విద్యా సహాయకులకు మినహాయింపు ఇవ్వాలని ఎంపిడిఓ శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం సమర్పించామని సచివాలయ సిబ్బంది తెలిపారు.

# స్పోర్ట్స్ విద్యార్థులను ఎంతో ఎత్తుకు తీసుకు వెళుతుంది.... ప్రధానోపాధ్యాయులు వేణు..

**కణేకల్లు, ఆగస్టు 22 ప్రభాతవార్త:**


జూడో పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అబినందిస్తున్న దృశ్యం

విద్యార్థి దశ నుండే స్పోర్ట్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎంతో ఎత్తుకు ఎదుకుతారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు అన్నారు. కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులు వేణు ఆధ్వర్యంలో జూడో శిక్షణా తరగతులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి పిల్లల తల్లిదండ్రుని పాఠశాలలకు ఆహ్వానించి జూడో స్పోర్ట్స్‌పై అవగాహన కల్పించారు. పిల్లలకు స్పోర్ట్స్ అనేది భవిష్యత్తు ఎంతో ముందుకు తీసుకెళ్లే విధంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే మా ఉపాధ్యాయులకు కూడా మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడే ప్రధానోపాధ్యాయులు దొరకడం కూడా పిల్లలు ఎంతో అదృష్టం చేసుకున్నారని గ్రామ ప్రజలు కూడా ఆయనకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్‌గా దివాకర్‌రెడ్డి నియామకం...


మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి

**రాయదుర్గం, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

రాయదుర్గం మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కిషోర్‌ను ఉన్నతాధికారులు బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ స్థానంలో గతంలో రాయదుర్గం మున్సిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్న దివాకర్‌రెడ్డిని రాయదుర్గం మున్సిపల్ కమీషనర్‌గా నియమించారు. ఎన్నికల నిమిత్తం మున్సిపల్ కమీషనర్లను భారీగా బదిలీ చేయడంతో కిషోర్ రాయదుర్గంకు వచ్చిన విషయం తెలిసిందే. గతంలో పనిచేసిన దివాకర్‌రెడ్డి రాయదుర్గం మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

03ATP27_03ATP27.qxd 22-08-2024 PM 10:30 Page 1



# మండల విద్యాధికారుల బదిలీలు ఎప్పుడో..?!

**- ఏడెనిమిది సంవత్సరాలుగా మండలాల్లో విధులు నిర్వహిస్తున్న ఎంఈఓలు - ప్రైవేటు పాఠశాలకు తొత్తులుగా మారారని కొందరు ఎంఈఓలపై విమర్శలు**

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

వివిధ శాఖల ఉద్యోగుల సాధారణ బదిలీలు చేపట్టిన ప్రభుత్వం ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా మండల విద్యాధికారుల బదిలీలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. గత 2017 నుండి ఇప్పటి వరకు ఎంఈఓల బదిలీలు జరుగకపోవడంతో వారిలో నిరుత్సాహం కనబడుతోంది. ఒకే చోట చాలా కాలంగా పనిచేస్తున్నందున కొందరు ఎంఈఓలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రైవేటు విద్యాసంస్థలకు తొత్తులుగా మారారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని మండలాల్లో 10 సంవత్సరాలుగా కూడా ఎంఈఓలుగా కొనసాగుతున్నవారు ఉండటం విశేషంగా చెప్పాలి. వివిధ ప్రభుత్వ శాఖల్లో మూడేళ్ళు పనిచేస్తే చాలు బదిలీ చేయడం జరుగుతుండగా విద్యాశాఖలో మాత్రం ఐదు పది సంవత్సరాలవుతున్నా ఎంఈఓల బదిలీలు జరుపకపోవడం విమర్శలకు తావిస్తోంది. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీలు జరుగుతున్నా, పాఠశాలలను జనరల్ స్టోర్లుగా మార్చి పెన్నులు, పెన్సిళ్లు, పాఠ్య, నోటు పుస్తకాలు, ఇతరత్రా స్టేషనరీ వస్తువులు, యూనిఫామ్‌లు టైలు, షూస్ తదితరాలను విక్రయిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వ్యక్తిగత లాభాల కోసం వత్తాసు పలుకుతునా న్నరని విమర్శలు ఉన్నాయి. విద్యార్థి సంఘాలు ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనల అతిక్రమణలు, అధిక ఫీజుల వసూళ్లపై ఆందోళనలు చేస్తే అప్పుడు మాత్రమే హంగామాచేసి ఆపై సర్దుకుపోవాలన్న తరహాలో వ్యవహరిస్తున్నారని పలు విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి. అంతే కాకుండా ఇటీవలి కాలంలో కుప్పలు తెప్పలుగా పుట్టుకొస్తున్న కొన్ని విద్యార్థి సంఘాలకు వారు ఆందోళనలు చేయకుండా ఎంఈఓలే కొందరు ప్రైవేటు విద్యాసంస్థలతో మామూళ్ళు ఇప్పించే మధ్యవర్తిత్వం చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. మండల విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలలను తనిఖీలు చేసి ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరవుతున్నారా లేదా, విద్యాబోధన ఎలా ఉంది, విద్యార్థులు హాజరు, నాణ్యమైన మధ్యాన్న భోజనం అందుతోందా ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఉన్నాయా లేదా తెలుసుకొని సరిచేయాల్సిన బాధ్యతలను విస్మరించి మండల వనరుల కేంద్రాలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. కొందరైతే క్యాంపుల పేరుతో ఎప్పుడెక్కడుంటారో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. కొందరైతే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకులతో సాన్నిహిత్యంగా ఉంటూ వారి భజన చేస్తూ తామేమి చేసినా ప్రశ్నించేవారు ఉండకూడదన్న తరహాలో నియంతృత్వ పోకడలు అవలంభిస్తున్నారని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.

# వేరుశెనగ పంటకు నష్టం జరుగకుండా జాగ్రత్తలు పాటించండి

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**



వేరుశెనగ రైతులకు సూచనలిస్తున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

అధిక వర్షపాతం నమోదైనందున పైరుకు నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. గురువారం ఆయన మండలపరిధిలోని కోనాపురం, పెన్నహోబిళం, షేక్షానుపల్లి గ్రామాల పరిధిలోని రైతులు సాగు చేసిన వేరుశెనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ అధిక వర్షపాతానికి లోనైన పంటకు 19:19:19 లేదా పొటాషియం నైట్రేట్‌ను 5 గ్రాములు ఒక లీటరు నీటితోకలిపి పిచికారిచేసుకుంటే పైరు ఆరోగ్యవంతంగా పెరుగుతుందన్నారు. ప్రస్తుతం వేరుశెనగ 50 రోజుల పైరు దశలో ఉంది కనుక ఎకరాకు 200 కేజీల జిప్సంను చల్లుకుంటే కాయ నాణ్యంగా ఉంటుందన్నారు. పురుగుల మందుల పిచికారి సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని లేకపోతే శ్వాసకోశ, చర్మ వ్యాధుల బారిన పడాల్సి వస్తుందన్నారు. చేతి తొడుగులు, మాస్కులవల్ల ఉపయోగాలను రైతులకు వివరించారు. అధిక వర్షాలకు పంట నష్టపోతే కేవలం పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే నష్ట పరిహారం లభిస్తుందని దీన్ని గమనించి రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి పంట నమోదు చేసుకొని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్షానుపల్లి, లత్తవరం, రైతు సేవా కేంద్రాల సిబ్బంది చిక్కన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విసుగెత్తిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలు..!

**- పగలు, రాత్రి అన్న తేడా లేకుండా గంటల తరబడి అమలవుతున్న కోతలు - విద్యుత్ కోతలపై స్పందించని ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు**

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**



అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలను విసుగెత్తిస్తున్నాయి. పగలు రాత్రి అన్న తేడా లేకుండా లేడికి లేచిందే పరుగు అన్న చందంగా ఎప్పుడు పడితే అప్పుడు గంటల తరబడి విద్యుత్ కోతలు అమలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. విస్తారంగా వర్షాలు కురుస్తున్నా వేసవి తరహాలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో ఉక్కపోత అధికంగా ఉంటోందని, దోమల బాధ తప్పడంలేదని ఇంట్లో ఫ్యాన్, ఏయిర్ కూలర్లు, లేకుండా ఉండలేని పరిస్థితులు ఉండగా ఉన్నఫలం గా, ఇష్టారాజ్యంగా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. కనీసం విద్యుత్ కోతలు ఎప్పుడెప్పుడు ఎంత సమయం ఉంటాయో ముందుగా ప్రకటిస్తే మా ఇబ్బందులేదో మేము పడతామని అంతే తప్ప ఇలా చెప్పాపెట్టకుండా కోతలు విధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వందలు, వేలరూపాయలు విద్యుత్‌బిల్లులు కట్టించుకునే విద్యుత్‌శాఖ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత ను విస్మరిస్తోందని మండిపడుతున్నారు. గడిచిన నెలరోజులుగా ప్రజలు అప్రకటిత విద్యుత్ కోతలతో సతమతమవుతుంటే విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోకపోవడం, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కూడా పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# 26న గోపాలకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**



పట్టణంలోని బళ్లారి బైపాస్ రోడ్డులోని రాధాకృష్ణ కళ్యాణ మండపంవద్దగల గోపాలకృష్ణ ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం శ్రావణ బహుళ అష్టమి ఈనెల 26వ తేదీన సోమవారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని గోపాలకృష్ణ యాదవ సంఘం తెలిపింది. ఉదయం గోపూజ, గణపతి పూజ, గీతా ప్రచారక్ దివాకర్ బృందంచే గీతా పారాయణం జరుగుతుందన్నారు. అనంతరం గోపాలకృష్ణ మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, అర్చనలు, అలంకరణ, మంత్ర పుష్పం, మహా మంగళహారతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మధ్యాన్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్దఎత్తున కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివాహ రిసెప్షన్ వేడుకలా..!!

**- పాఠశాలకు నూతన వధూవరులకు ఆహ్వానించి ఘన స్వాగతం**
**- విద్యార్థులతో స్వాగతాలు, సిబ్బందికి నాన్‌వెజ్ భోజనంతో విందు**
**- పాఠశాల హెచ్ఎం తీరును తప్పుబడుతున్న తోటి ఉపాధ్యాయులు**

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులే కళ్యాణ మండపంగా మార్చి కొత్తగా పెళ్లైన తన కొడుకు కోడలిని పాఠశాలకు ఆహ్వానించి రిసెప్షన్ తరహాలో వేడుక నిర్వహించిన ఘటన ఉరవకొండ మండలంలోని ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 20వ తేదీన జరిగింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఉదంతానికి సంబంధించి వివరాల్లోకి వెళితే...ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తన కొడుక్కు ఈనెల రెండో వారంలో వివాహం జరిపించారు. ఈ క్రమంలోనే నూతన జంటను పాఠశాలకు పిలుచుకొని వచ్చి వారికి విద్యార్థులతో వీఐపీల తరహాలో దారిపొడవునా పూలజల్లు కురిపిస్తూ వారితో పూల బోకేలు ఇప్పించి ఘన స్వాగతం పలికించి, సపర్యలు చేయించారు. నూతన వధూవరులను అన్ని తరగతి గదులను తిప్పి విద్యార్థులకు పరిచయం చేయించి వారికి వివాహ శుభాకాంక్షలు చెప్పించడం విమర్శలకు తావిస్తోంది. అంతే కాకుండా ఎంతో విలువైన ఒక రోజంతా విద్యార్థులకు చదువు చెప్పడం పక్కనబెట్టి నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పించడం, పాఠశాలలో చికెన్ వండించి తోటి ఉపాధ్యాయులకు నాన్‌వెజ్ భోజనంతో విందు ఏర్పాటు చేయించడం ఉదయం నుండి సాయంత్రం వరకు విందు, వినోదాలతో ఎంజాయ్ చేసిన విషయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తన కొడుకు పెళ్లి విందు ఇవ్వాలంటే ఎక్కడైనా ఒక పంక్షన్‌హాల్ అద్దెకు తీసుకొని అందరినీ ఆహ్వానించి అక్కడ ఈ తతంగం చేయాలిగాని విద్యా బుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలను పంక్షన్ హాల్‌గా మార్చడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన

**అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి మండలం పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో మీకు తెలుసా.. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించా రు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సత్యసాయి జిల్లా, ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా.. ఐఈసి కాంపెయిన్‌ను ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. హెచ్ఐవి ఎలా వస్తుంది. ఎలా వ్యాపించదు, ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను వివరించారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, అది అంటువ్యాధి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ ప్రాజెక్టు మేనేజర్ అశ్వర్థనారాయణ, ఓఆర్‌డబ్ల్యూ గీతమ్మ, పిఈలు జయమ్మ, రంగమ్మ, ప్రధానోపాధ్యాయులు యోగీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి - ఎంపిడిఓ

**అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ప్రతి సంవత్సరం పంచాయితీకి ఒక రోజు, ఉపాధిహామీ పనుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించేవారు. అందుకు భిన్నంగా ఈ సారి ఒకే రోజులోనే గ్రామ సభలను మండల వ్యాప్తంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. 23వ తేది 13 పంచాయితీల పరిధిలోనూ ఒకేసారి సచివాలయాల వద్ద గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రవి ప్రసాద్ తెలిపారు. ఆయా పంచాయితీల పరిధిలో సచివాలయాల వద్ద దాదాపు 72 పనుల కోసం గ్రామ సభలు విన్నవించుకోవచ్చని తెలిపారు. కేవలం ఉపాధజ పనులే కాక డ్రైనేజీలు, రోడ్లు, ఇతరాత్ర పనులపై కూడా గ్రామ సభలు సమస్యలను వినతిపత్రాల రూపంలో తెలుపుకోవచ్చని ఎంపిడిఓ తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న కూలీలు, సమస్యలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**



చిరంజీవి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న అభిమానులు

మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు గురువారం ఉరవకొండ పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక బాలాజీ సినిమా హాల్ ప్రాంగణంలో అఖిల భారత చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు హరిశంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని సినిమా హాల్ ముందు బాణాసంచా పేల్చి కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ చిరంజీవి గొప్ప మానవతా వాదని ఆయన నెలకొల్పిన బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ద్వారా ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారన్నారు. పద్మభూషణ్, పద్మవిభూషణ్ పురస్కారాలు అందుకున్న ఆయన మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, బీజేపీ యువమోర్చ జిల్లా అధ్యక్షుడు రంజిత్ చౌహాన్, బాలాజీ సినిమా హాల్ యజమాని దండా కృష్ణ ప్రసాద్, జనసేన వజ్రకరూరు మండల అధ్యక్షుడు అచనాల కేశవ్, బెలుగుప్ప మండల అధ్యక్షుడు కాశంశెట్టి సుధీర్, అభిమానులు శేఖర్, సోమశేఖర్, రాజేష్, తిలక్, అనీల్‌రెడ్డి, విజయ్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు

**మడకశిర టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త**



చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా రోగులకు బ్రెడ్లు, పళ్లు పంపిణీ చేస్తున్న జనసైనికులు

మడకశిర పట్టణంలోని మెగాస్టార్ చిరంజీవి అభిమాన నియోజకవర్గం సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను జనసైనికులు పంపిణీ చేశారు. మెగాస్టార్ చిరంజీవి నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మండల పరిధజలోని హిందూపురం రోడ్డులో గల హైవే పక్కన మొక్కలను జనసైనికులు నాటడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా జనసైనికులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. శ్రీ ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జనసైనికులు చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు రాధాకృష్ణ, పవన్, ప్రకాష్, హర్షిత్, తెలుగు యువత సంతోష్, పవన్ చిరంజీవి యువత అధ్యక్షులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూముల వల్ల.. చుక్కలు చూస్తున్నాం..

**- రెండు లక్షల ఖాతా సమస్యలు పరిష్కారం ఎప్పుడు**

**అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

అగళి మండలంలో చుక్కల భూములు, రెండు లక్షల ఖాతాలో ఉన్న భూముల రైతులకు రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించకుండా నాన్చుతూ చుక్కలు చూపిస్తున్నారని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లుగా ఈ సమస్య ఉన్నా పరిష్కరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2017, 18, 19 సంవత్సరాల్లో వన్‌బికి ఆధార్ లింక్ చేశారు. ఖాతా నెంబర్లు దొరికిన వారివి లింక్ చేశారు కానీ ఊర్లో లేని రైతుల భూములను లింక్ చేయకపోవడంతో అవి రెండు లక్షల ఖాతాల్లోకి వెళ్లిపోయాయి. భూమిని సాగు చేస్తున్న, అనుభవం ఉన్న వన్ బిలు పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడంతో సదరు రైతులకు ప్రభుత్వం నుంచి అందే సబ్సిడి రుణాలు, విత్తనాలు, ఎరువులు పనిముట్లు, ఇన్‌పుట్ సబ్సిడి పిఎం కిసాన్‌లాంటివి వారికి అందవు. రెండు లోల ఖాతాల్లో ఉన్న భూములకు రైతుల పేర్లు అనుభవం ఉంటుంది కానీ మ్యూటేషన్, బి పట్టా రైతు పేరున ఉండదు. దేవాలయ భూములు చెరువు భూములు, మండల గుట్టల భూములు ఇలాంటి వాటిని సాగు చేస్తుంటారు కానీ వారికి 1బి, పాస్ బుక్కులు అందక పోవడంతో వారు ఈ సమస్య పరిష్కారం కోసం ఏళ్ల తరబడి రెవెన్యూ కార ఆయలయం చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు భూములకు సంబంధించి అడంగల్ ఎంత సాగు చేస్తున్నారు, పేరు, రికార్డులు, ధృవీకరణ పత్రం వంటివి సమర్పిస్తే ఉన్నతాధికారులకు పంపి సమస్యను పరిష్కరిస్తామని ఇన్‌చార్జ్ తహశీల్దారు సుబ్బారావు తెలిపారు. ఇలాంటి భూములు ఆర్‌హెచ్ పుస్తకంలో నమోదై ఉంటాయి. అవన్నీ వివరాలను సేకరించాల్సి ఉంటుంది. చుక్కల భూములకు వస్తే రీ సర్వే చేసే సమయంలో గ్రామాల్లో లేని రైతుల భూములు చుక్కల భూములుగా ప్రభుత్వం గుర్తించింది. సాగు చేస్తుంటారు కానీ వారి ఊర్లు పేర్లు ఉండవు. 1బి, పట్టాదారు పాసుపుస్తకాలు కావాలంటే సాగు చేస్తున్న వివరాలు, రైతుల పేర్లు, ఆర్‌హెచ్ కాపీ, పట్టా, ధృవీకరణ పత్రం, ఎంజాయిమెంట్ సర్టిఫికెట్ వీటన్నింటినీ రెవెన్యూ కార్యాలయానికి సమర్పిస్తే వాటిని పరిష్కరించి రిపోర్టులను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపి ఖాతాలను రెగ్యులరైజ్ చేస్తామని ఇన్‌చార్జ్ తహశీల్దారు తెలిపారు. చుక్కల భూములైన రెండు లక్షల కాతాల భూములైనా డైక్లాట్ ఆర్‌ఎస్‌ఆర్‌లో పేర్లు ఉంటాయి. 1932 సంవత్సరంలో బ్రిటీష్‌వారు వీటిన్నింటినీ గుర్తించి బీడుభూములకు పట్టాలు ఇచ్చారు. వాటిని రెగ్యులరైజ్ చేసుకోవాలంటే ఆర్‌హెచ్ కాపీ, ఆర్‌ఎస్‌ఆర్ కాపీ, డైక్లాట్, అడంగల్, బి పట్టా, వారి వద్దగల రికార్డులను తీసుకుని రెవెన్యూ అధికారులకు సమర్పిస్తే ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలనైనా వారి సాగు మేరకు రిపోర్టులను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**రామగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త**



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న చిరు అభిమానులు

మండల పరిధిలోని నసనకోట గ్రామంలో పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్కూల్ పిల్లలకు పుస్తకాలతోపాటు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మెగాస్టార్ చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన అభిమానులు కోరారు. ఈ కార్యక్రమంలో చిరు అభిమానులు కెబి.రామాంజినేయులు, సి.విజయ్‌కుమార్, యు.ఉమాకాంత, బి.మురళీ పాల్గొన్నారు.

# వై.రాంపురం జెడ్పీ హైస్కూల్‌కు కంప్యూటర్ వితరణ

**- 2000-01 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఔదార్యం**



హెచ్ఎం జానకికు కంప్యూటర్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వై.రాంపురంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులకు కంప్యూటర్‌ను అందజేశారు. పాఠశాలకు కంప్యూటర్ అవసరమని తెలుసుకున్న పాఠశాలలో 2000-01 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకికు కంప్యూటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటరెడ్డి, శంకర్, బాబు, వనమూర్తి, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం ద్వారా మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**అమరాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం

అమరాపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్నిన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో అమరాపురం ఎంపిపి ఈరన్న, ఎంపిడిఓ భాస్కర్‌లు మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకంపై గ్రామసభలను నిర్వహించడంతో పాటు ఈ సభ ద్వారా 2024-25 ఆర్థికన సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పనుల ప్రతిపాదనలను చేపట్టనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కూలీలు, సచివాలయం సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం జెఇ జగదీష్, ఎంపిటిసి జయరాం, టెక్నికల్ అసిస్టెంట్లు హెన్రీ అరుణ్‌కుమార్, లావణ్య, హనుమంతరాయప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

**గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త :**



మహిళ ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

మండలంలోని తురకపల్లి గ్రామానికి సునీత (34) అనే వివాహిత గురువారం పురుగులమందుసేవించి ఆత్మహత్యకు పాల్పడింది. సునీత ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ఆమె భర్త వెంకటేశ్వర్‌రెడ్డి ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి కమార్తె, కుమారుడు వున్నారు. అందిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నబీరసూల్ కేసు నమోదు చేసుకని దర్యాప్తు చేస్తున్నారు.

# అతిసార వ్యాధితో మరణించిన కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న ఎంఎల్ఏ ఎంఎస్.రాజు

**గుడిబండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొంకల్లు, రొళ్ల మండలం ఎం.రాయాపురం గ్రామాలలో అతిసార వ్యాధితో మరణించిన కుటుంబాలకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తితో కలిసి కొంకల్లు, ఎం.రాయాపురం గ్రామాలను సందర్శించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాలలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం చేయకుండా తాగునీటి పైప్‌లైన్లను మరమ్మత్తులు చేయకుండా కలుషితమైన తాగునీటి ట్యాంకర్లను శుభ్రపరచకుండా నిద్రమత్తులో ఉండడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని, వైసీపీ ప్రభుత్వం నాయకులు దోచుకొని దాచుకోవడంలో బిజీగా ఉండి ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించకుండా కేవలం నిధుల స్వాహా కోసమే శ్రీరామిరెడ్డి తాగునీటి ప్రాజెక్టు నడపడం వల్ల ఇప్పుడు ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గ ప్రాంత ప్రజలకు అండగా ఉంటూ భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఎదురు కాకుండా ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే విధంగా ప్రభుత్వం అన్ని శాఖలను సమన్వయం చేసుకునొ ముందుకు వెళతామని భరోసా ఇచ్చారు. తదనంతరం బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రాజు తనవంతు సహాయంగా దాదాపు ఒక కుటుంబానికి 20వేలు చొప్పున 9 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ మంజువాణి, ఎంపిడిఓ రామారావు, ఈఓఆర్డి నాగరాజునాయక్, పంచాయితీ కార్యదర్శిలు ప్రకాష్, గోవిందప్ప, అమరేష్, తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, దుర్గేష్, క్రిష్ణమూర్తి, లాయర్ శివకుమార్, మాజీ ఎంపిటిసి భోజరాజు, రామాంజి, ఉమేష్, మంజునాథ్, రంగాయాదవ్, రామచంద్ర, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల సొసైటీ బ్యాంకు వద్ద నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**- సహకార సంఘాల్లోని కంప్యూటరీకరణ సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన**

**గోరంట్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త**



బ్యాంకు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూ టరీకరణ విధానం లో నెలకొన్న సమ స్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం గోరంట్ల పట్టణంలోని ఏడిసిసి బ్యాంకు వద్ద నల్లబ్యాడ్జీలతో సిబ్బంది నిరసనకు దిగారు. కేంద్ర, ప్రభుత్వం నిర్ణయంతో నాబార్డ్ వారి సహకారంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ ప్రక్రియ జరుగుతోంది. అయితే కంప్యూటరీకరణ ప్రక్రియలో ఉద్యోగులకు మరింత మానసిక ఒత్తిడి, ఆందోళన నెలకొంటోందని సంబంధించిన సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఇందులో భాగంగా నిరసన తెలుపుతూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నారు. ప్రధానంగా విజయవాడలోని అలంకార ధర్నా చౌక్ వద్ద సహకార కేంద్ర బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు మేనేజర్ ఎస్ఎల్ఎన్ గుప్తా, అసిస్టెంట్ మేనేజర్ హరికృష్ణ, సొసైటీల సిఇఒలు అన్వర్‌బాష, జగన్‌మోహన్‌రెడ్డి, సందీప్‌కుమార్, శంకర్, సాయి, క్లర్కు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతం చేయండి

**- టిడిపి మండల కన్వీనర్ గణేష్**

**అమరాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



టిడిపి మండల కన్వీనర్ గణేష్

మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కేంద్రాల్లో జరిగే జాతీయ ఉపాధి హామీ గ్రామసభలకు మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్ కోరారు. గ్రామ పరిధిలో జరిగే గ్రామ సభలకు అధికారులు హాజరై పంచాయతీల్లో ప్రజలకు పలు అంశాలపై ప్రభుత్వం అవగాహన కల్పించనున్నారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గ్రామసభల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న దృష్ట్యా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీఐని సన్మానించిన తెదేపా నాయకులు





సిఐని సన్మానిస్తున్న దృశ్యం...

**గుమ్మఘట్ట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

రాయదుర్గం పోలీస్ స్టేషన్లో నూతనంగా రాయదుర్గం రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకట రమణను గుమ్మఘట్ట తెదేపా నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక ఆర్యదర్శి చిన్నకృష్ణ, 31వ వార్డు ఇన్‌చార్జ్ యల్లప్ప, 32వ వార్డు ఇన్‌చార్జ్ రాజశేఖర్, ఐటిడిపి మండల అద్యక్షులు రవిచంద్ర, పిడి. వన్నూరప్ప, మంజునాథ, మారేన్న, ప్రవీణ్ తదితరులు సీఐకి శాలుకా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

04ATP22_04ATP22.qxd 22-08-2024 PM 10:37 Page 1



# కృష్ణ జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


మోటర్ వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే


. రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

యల్లనూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలోని కోడుమూర్తి వద్ద వున్న ఎల్ 3 పంపుహౌస్ వద్ద గురువారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కృష్ణ జలాలను విడుదల చేశారు. ముందుగా ఎమ్మెల్యే మోటర్ వద్ద టెంకాయలు కొట్టి పూజలు చేసి మోటర్ ఆన్ చేశారు. అనంతరం అక్కడి నుండి గడ్డంవారిపల్లి చెరువు వద్ద నీరు వచ్చే చోట జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి అన్నారు. చెరువులకు నీరు రావడంతో ఇక్కడ వున్న రైతులు మంచి పంటలు వేసుకోచ్చన్నారు. అలాగే బోర్లలో నీటి మట్టం పెరుగుతుందన్నారు. రోజు 500 క్యూసెక్కుల నీరు వదులుతారని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, మాజీ జెడ్పిటిసి కొత్తమిద్దె వెంకటరమణ, సర్పంచు కుళ్లాయప్పనాయుడు, టిడిపి నాయకులు మోహన్‌నాయుడు, నరేంద్రనాయుడు, రామకృష్ణారెడ్డి, పుల ్లయ్య, శ్రీనివాసులరెడ్డి, దొడ్లో సుబ్బరాయుడు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురు వారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌సిఎపి కార్యక్రమం కింద 2020-21 నుండి 2023-24 వరకు 11 కోట్ల 4 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇం దులో ఇప్పటి వరకు 3.5 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. మిగిలిన 7.79 కోట్ల రూపాయల నిధులు అందుబాటులో వున్నాయని నగరంలో పచ్చదనం పెంపొం దించడం, రోడ్ల అభివృద్ధి లాంటి పనులు చేపట్టాలన్నారు. ఎన్‌సిఎపి కార్యక్రమం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి 4.48 కోట్లు మంజూరు కావడం జరిగిందని అయితే ఇంతకు ముందు విడుదలైన నిధులు 75 శాతం పూర్తయితే ఇప్పుడు మంజూరైన నిధులు విడుదలవుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేస్తూ టెండర్లు పిలవడం, పనులు మొదలు పెట్టి పూర్తి చేయడం లాంటి అన్ని రకాల పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం కింద జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఇందుకోసం షెడ్యూల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కిషోర్‌రెడ్డి, నగరపాలకసంస్థ కమీషనర్ పివిఎస్ఎన్ మూర్తి, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరమ్మ, పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్‌రెడ్డి, నగరపాలక సంస్థ ఇఇ సూర్యనారాయణ, డివైఇఇ సుభాష్‌చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసే కూటమి ప్రభుత్వం మాది.. ఎమ్మెల్యే రాజు


ఓబులమ్మ ఇంటి స్థలంలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజు


పెంపకం దారుడు రామన్నకు గొర్రెలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ప్రజా అవసరాలను గుర్తించి ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసే కూటమి ప్రభుత్వం మాదని ఎమ్మెల్యే రాజు ధీమా వ్యక్తం చేశారు. గత నెల ఒకటవ తేదిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుండుమలకు వచ్చిన సందర్భంగా ఓ అర్హులైన అభాగ్యురాలు గ్రామవాసి ఓబులమ్మ నివాసం ఉంటున్న దయనీయ స్థితిలో ఉంటున్న ఇంటిని సందర్శించి సమస్యను ఆలకించి ఉన్నఫలంగా సొంతింటిని మం జూరు చేయాలని, అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే గురువా రం స్థానిక ఎమ్మెల్యే రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు గుండుమల గ్రామాన్ని సందర్శించి ఓబులమ్మకు సొంతింటి కలను నిజం చేయడంలో భాగంగా ఆమెకు కేటాయించిన సొంతింటి ఇళ్ల నిర్మాణా నికి భూమి పూజను చేశారు. దీంతోపాటు ఆనాడు అదే గ్రామానికి చెందిన రామ న్నకు ప్రభుత్వం నుంచి భరోసా కల్పిస్తూ గొర్రెలను మంజూరు చేస్తామని ప్రకటించిన విధంగా గొర్రెలను ఎమ్మెల్యే రాజు తన స్వహస్తాలతో గొర్రెలను రామన్నకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారి అవసరాలకు అనుగుణంగా శాశ్వత సంక్షేమ పథకాలను అందించడానికి కూటమి ప్రభుత్వం సంసిద్దంగా ఉంటుందని మరో మారు పునరుద్ఘాటించారు. అనంతరం ఆయన నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో విషపు కోరలు చాచి ప్రజల ప్రాణాలను హరిస్తున్న మహమ్మారి అతిసారం సోకిన గ్రామాల్లో సందర్శించి మృతి చెందిన బాధితులను పరామర్శిస్తూ ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈయన వెంట రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్ప, మాజీ సర్పంచు చంద్రప్ప, గుండుమల సర్పంచు కరియన్న, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప తదితరులు ఉన్నారు.

# జిల్లాలో బ్యాల వివాహాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు


పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త

జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో బాల్య వివాహాల నివారణ, కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకో వాలన్నారు. స్కిల్ డెవల ప్‌మెంట్ అధికారి వారి ద్వారా బాల్య వివాహాలు జరగకుండా ఆపిన అనంతరం పిల్లలకు చెందిన వారి కుటుం బాల్లోని వారికి నైపుణ్యం కలిగించే శిక్షణ అందించి జాబ్‌మేళాలో ఉద్యోగం ఇప్పించేలా చూడాలన్నారు. పాఠశాలల్లో మెడికల్ చెకప్‌లు నిర్వహించాలని వైద్యఆరో గ్యశాఖ అధికారులను ఆదేశించారు. బాల్యవివా హాలు జరుగుతుంటే 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యాలయంలో మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం వచ్చే వారి వయసు వివరాలు పరిశీలించారు. అంగన్‌వాడి వర్కర్లు, కార్య కర్తలు పాల్గొనేలా చూడ ాన్నారు. అనంతరం బాల్య వివాహాలు ఇక అనంత పురంలో జరగకూడ దని పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమా వేశంలో సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, డిటిడ బ్ల్యుఒ రామాంజినేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఇఒ వరలక్ష్మి, డివిఈఒ వెంకటరమణనాయక్, ఐఅండ్‌పిఆర్ డిఐపిఇఆర్‌ఒ గురుస్వామిశెట్టి, ఎండోమెంట్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఆదిశేషనాయుడు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కత్తా సంఘటనను నిరసిస్తూ..

## - బాలాజీ ఫార్మసీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల ప్రదర్శన భారీ ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక రుద్రం పేట బైపాస్ లో గల బాలాజీ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో కలకత్తా ట్రైనీ డాక్టర్ హత్యా చార ఘ టనను నిరసిస్తూ బాలాజీ ఫార్మసీ కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీధర్, కళాశాల బోదన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, వి ద్యార్థులు నగరం లోని సప్తగిరి సర్కిల్ కూడలి నుండి క్లాక్టవర్ వరకు నిరసన ర్యాలీను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.వి.శ్రీధర్ మాట్లాడుతూ.. స్త్రీలపై హత్యా చారాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తూ నింధితులను కఠినంగా శిక్షించాల ని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళా శాల మహిళా సాధికారిత విభాగాది ్పతి కె.రాధిక, సిబ్బంది పాల్గొ న్నారు. కొల్‌కత్తా ఘటనలో దర్యాప్తును ముమ్మరం చేసి నింధితులకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసు కోకుండా ఒక ఉదాహరణగా కఠిన శిక్షలను విధించాలని బాధిత కుటుం బాని కి తగిన న్యాయం చేయాలని ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.

# తాడిపత్రి పట్టణంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కొనసాగుతున్న పటిష్ట చర్యలు


తాడిపత్రిలో పోలీసు బందోబస్తు

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి

తాడిపత్రి పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం తలెత్తకుండా ఎస్పీ దగ్గరుండి పటిష్ట చర్యలు చేపట్టారు. గ త రెండు రోజులు తాడి పత్రి లో బస చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ అక్కడే ఉన్నారు. బందోబస్తు ఎప్పటికప్పుడు సమీక్షించి తాడిపత్రిలో ప్రశాంతత లోపించకుండా చర్యలు చేపడుతున్నారు. వీరితోపాటు ఐదుగురు డిఎస్పీల ఆధ్వర్యంలో 250 మంది పోలీసులతో బం దోబస్తు కొనసాగుతోంది. జనం సులువుగా, సమూహాలుగా ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలు, కాలనీలు, ఏదైనా గొడ వలు జరిగే ప్రాంతాలను గుర్తించి పటిష్ట పోలీసు చర్యలు చేపట్టారు. 29 ప్రాంతాలలో 24/7 పికెట్ల నిర్వ హన, సిఐల ఆధ్వర్యంలో 2 మొబైల్ పార్టీలు సంచరింపు, తాడిపత్రి పరిసర మండలాలకు చెందిన వ్యక్తులు, కొత్త వ్యక్తులు సమూహాలుగా ఏర్పడ కుండా ముందు జాగ్రత్తల చర్యలు చేప ట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ డివి.రమ ణమూ ర్తి ఆకస్మిక తనిఖీలు, పికెట్ల సిబ్బంది అప్రమత్తంపై చెకింగ్‌లు నిర్వహిస్తున్నారు.

# ఇసుక కార్యకలాపాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త

జిల్లాలో ఉచిత ఇసుక కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఉచిత ఇసుక కార్యకలాపాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఇచ్చిన ఆదేశాల మేరకు మైన్స్, ఇతర శాఖల జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల ప్రత్యేక అధికారులు ఇసుక రీచ్‌లను, స్టాక్ పాయింట్లను తనిఖీ చేయాలని, జిల్లాలో ఇసుక అమలును మెరుగుపరచాలన్నారు. తాడిపత్రి మండల పరిమితుల్లో గుర్తించిన 620 మెట్రిక్ టన్నుల అక్రమ నిల్వలపై చర్య తీసుకుంటున్న నివేదికను సమర్పించాలని డిఎంజిఒను ఆదేశించారు. ఇసుక బుకింగ్ కోసం రాయదుర్గం తహశీల్దార్ కార్యాలయంలో ఒక అధికారిని బాధ్యులను నియమించి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. స్టాక్ యార్డ్ వద్ద ట్రక్కుల్లో లోడ్ చేయబోయే తేదీ, సమయాన్ని పేర్కొంటూ బుకింగ్ రశీదు జారీ చేయాలన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలను కమీషనర్, మైన్స్, జియాలజీ పోర్టల్ నమోదు చేయాలన్నారు. ఇసుక రవా ణాకు సంబంధించి రవాణదారులు ఎలాంటి ఉల్లంఘనలు చేసినా అన్ని సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పర్యవేక్షించేందుకు స్టాక్ యార్డులకు సమీపంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీలతో కూడిన చెక్‌పోస్టు పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక సరఫరాకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడానికి, ఫిర్యాదులు స్వీకరించడానికి టోల్ ఫ్రీ నెంబర్ 08554-298380కు తెలప వచ్చన్నారు. అందిన ఫిర్యాదులను 24 గంటల్లోపు పరిష్కరించాలని, ప్రతి కూల వార్తలపై నివేదికలను సమర్పించా లన్నారు. ఇసుక కార్యకలాపాల సంతృప్తిస్థాయిల గురించి విచారించడానికి జాయింట్ కలెక్టర్ వినియో గదారులకు ఫోన్ చేసి తెలుసు కోవాలన్నారు. జెసిపి ఎక్స్‌కవేటర్స్ కార్య కలా పాలకు ఇన్‌చార్జ్‌గా సంబంధిత ఎంపిడిఒ వుంటారని, స్టాక్ యార్డ్ వద్ద ఇసుకను లోడ్ చేసే ఏజెన్సీ అవసరాన్ని బట్టి జెసి పి ఎక్స్‌కవేటర్ల సంఖ్యను మె రుగు పరచాలన్నారు. జుంజురాపల్లి ఇసుక రీచ్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో వాట్సాఫ్ గ్రూప్ ఏర్పాటు చే యాలన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక తరలింపుకు అవకాశం వున్న ప్రాంతాల్లో పోలీసుశాఖ బీట్ పాయింట్లను కేటాయిం చాలన్నారు. జిల్లాలో ఉచిత ఇసుక కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అరెస్టులో అలసత్వంపై ఆందోళన : బోయరెడ్డిపల్లి బాధితుల వినూత్న నిరసన


యాడికి పోలీసు స్టేషన్ ఎదుట నిరసన నినాదాలు చేస్తున్న బాధితులు


పోలీసులతో వాగ్వాదానికి దిగిన బాధితుల కుటుంబ సభ్యులు

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 22, ప్రభాతవార్తః యాడికి మండలం బో యరెడ్డిపల్లి ఘర్షణ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో పోలీసులు అల సత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తూ చింతకాయల రవి అనే బాధితుని బం ధువులు గురువారం వినూత్న నిరసన చేపట్టారు. యాడికి పోలీసుస్టేషన్ సమీపంలో రాష్ట్రీయ రహదారిపైకి చిన్నారులు, మహిళలు తరలివచ్చి ఫ్లెక్సీని చేపట్టి పోలీసులు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. దాడిచేసి గాయ పరచిన నిందితులు కళ్లెదుటే తిరుగుతున్నా పోలీసులు అరెస్టు చేయక పోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వర్గం వారిని వెంటనే అరె స్టుచేసి, మరో వర్గం వారిని చూసీ చూడనట్లు వదిలేయడం ఎంతవరకు సమంజసమని వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

ఈ నెల 15వ తేదీ న పడమల శివగంగరాజు, పడ మల లక్ష్మినారాయణ వర్గాల మధ్యన బొగ్గుల లారీ వెళ్లే దారి విషయంలో ఘర్షణ చోటు చేసుకోవడం, రాళ్లదాడులకు పాల్పడటం, రక్తగాయాలవడం జరిగింది. పడమల లక్ష్మినారాయణ ఫిర్యాదుతో కుక్కల నాగేశ్, కుక్కల శ్రీనివాసులు, కుక్కల రమణ,కుక్కల ప్రవీణ్, కుక్కల ప్రసాద్, పడమల శివ, పడమల వేణుగోపాల్‌లతో పాటు మొత్తం 12 మందిపై హత్యాయత్నం కేసు తో పాటు మరికొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పడమల శివగ ంగరాజు ఫిర్యాదుతో పడమల ప్రసాద్, పడమల గురుమోహన్,పుట్లూరు ఓబులేసు, లక్ష్మినారాయణ, చింతకాయల గంగన్న, చింతకాయల రవిలతో పాటు మొత్తం 22 మందిపై హత్యా య త్నం కేసుతో పాటు మరికొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సంఘటన జరిగిన వెంటనే చింతకాయల రవి వర్గానికి చెందిన 14 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కుక్కల నాగేశ్ వర్గానికి చెందిన 12 మం దిలో ఒక్కరిని కూడా ఇప్పటి వరకు అరెస్టు చేయక పోవడంతో గురు వారం చింతకాయల రవి వర్గానికి చెందిన మహిళలు ఆందోళనకు దిగడం చర్చనీయాం శంగా మారింది. పరస్పరం ఘర్షణ కేసులో నిందితుల అరెస్టు కోసం ఒక వర్గం బాధితులు ఫ్లెక్సీ చేతపట్టి రోడ్డెక్కడం గమనార్హం. ఆందోళన చేపట్టిన మహిళలకు నచ్చచెప్పి పంపిన పోలీసులు సాయంత్రం బోయరెడ్డిపల్లికి వెళ్లి నిందితుల ఆచూకీ కోసం ఆరా తీయడం ప్రారంభించారు.

# ఆగస్టు 25 నుంచి జీ తెలుగు సీరియల్స్ సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు



జీ తెలుగు సీరియల్స్ పోస్టర్

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరోసరైజ్‌తో వస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైంది, సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్టు 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరేళ్ల సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యా రాగం, త్రినయని సీరియల్స్ ఇక నుంచి ఆదివారం కూడా తమ అభిమా నులను అలరిస్తాయి. చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ల సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8గంటల కు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్‌మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభి మానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజు ప్రేక్షకులను అలరిం చనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మా త్రం యధాతథంగా సోమవారం నుంచి శని వారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నాన్‌స్టాప్ సీరి యల్ ట్రీట్‌తోపాటు ఈ ఆదివారం మధ్యా హ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను కూడా అందిస్తోంది జీ తెలుగు. థియేటర్స్‌లో విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఆకట్టుకునే కథ, కథనం, అద్భుతమైన తారాగణంతో బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది. ఈ ఆదివారం నుంచి వారంవారం నాన్‌స్టాఫ్ సీరియల్స్‌తోపాటు సరికొత్త సినిమాలను ఆస్వాదించేందుకు మీరూ సిద్ధం కండి..

# రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం


కొత్తగా ఎంపికైన రైతు సంఘం నాయకులు

శింగనమల, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నెలకొన్న రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కొత్తగా ఎంపికైన మండల రైతు సంఘం నేతలు పేర్కొన్నారు. గురువారం నూతనంగా ఎం పికైన సిపిఎం మండల రైతు సంఘం నాయకులు కోరె శ్రీనివాసులు యాదవ్, కొండారెడ్డి పత్రికా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు అవకాశం కల్పించిన జిల్లా నాయకులకు, సీపీఎం నాయకులకు ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు. శింగన మల రైతు సంఘం అధ్యక్షులు చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన కోరే శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శిగా ఇరువెందుల గ్రామానికి చెందిన కొండారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

# ఉపాధి హామీ పనుల ఎంపిక కొరకు గ్రామ సభలు

## - ఈఓఆర్డి మురళీకృష్ణ, ఏపిఓ శ్రీదేవి

శింగనమల, ఆగస్టు 22 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మండల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరం కొత్త పనుల ఎంపిక కొరకు నేడు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఇఓఆర్డి మురళీ కృష్ణ, ఏపిఓ శ్రీదేవిలు తెలిపారు. గురువారం వారు పత్రికా సమా వేశంలో మాట్లాడుతూ.. గ్రామ సభలలో కూలీలు, మేట్లు, శ్రమ శక్తి సంఘాల సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయితీ కార్యదర్శిలు ఉపాధి హామీ పథక సిబ్బంది, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపి టిసిలు, గ్రామ ప్రజలు అందరూకలిసి చర్చించి కొత్త పనులను ఎంపిక చేసు కోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా కూలీలకు ఉపాధిహామీ పథకం హక్కుల గురించి అవగాహన కల్పించడం, ముందుగా మంజూరైన పనుల గురించి చదివి వినిపించుట, ఉపాధిహామీ పథకంలో సామాజిక తనిఖీ ప్రాధాన్యత గురించి కూలీలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు.

# ఉచిత డిఎస్సీ కోచింగ్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

డిఎస్సీ-2024 కోచింగ్ కోసం స్కూల్ అసిస్టెంట్, యస్‌జిటి ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం గిరిజన అభ్యర్థులకు రెండున్నర నెలల నుంచి 3 నెలల పాటు జరిగే ఉచిత శిక్షణ గిరిజన అభ్యర్థుళ నుంచి దరఖాస్తున్న ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజినేయులు గురువా రం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన అభ్యర్థులను డిగ్రీ బిఇడి/ఇంటర్, డిఇడి/టిఇటి పరీక్ష, వయస్సు/మెరిట్ ఆధారంగా దరఖాస్తులు స్వీకరిస్తా మన్నారు. ఆసక్తిగల గిరిజన అభ్యర్థుళ నుంచి దరఖాస్తులు ఆహ్వానిసు ్తన్నామని, దరఖాస్తు ఫారములు గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయంలో లభిస్తా యన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను నెల 31వ తేది సాయంత్రం 5 గంటల లోపు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఈ ఏడాది డిసెంబర్ 8న జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కోసం సెప్టెంబర్ 6వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని డిఈఓ బి.వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్‌కార్డులో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, పుట్టిన తేది, తండ్రి పేరు నమోదు చేయా లన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ, కుటుంబ సంవత్సరం ఆదాయం 3,50,000లోపు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష రాయుటకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి దృవ పత్రాలు అవసరం లేదు. కానీ పరీక్ష రాసే సమయంకు అన్ని దృవపత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్ష రుసుము ఓసి, బిసి, విద్యార్థులకు రూ.100, యస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50, పరీక్ష రుసుమును ఆన్‌లైన్ అప్లికే షన్‌లో ఇవ్వబడిన ఎస్‌బిఐ కలెక్ట్ లింక్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌లో గానీ, లేదా అనంతపురం కమలానగర్‌లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ పరీక్షల విభాగంలో సంప్రదించాలని కోరారు.

# జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన అదనపు ఎస్పీ (అడ్మిన్)


పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ని అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి (అడ్మిన్) గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీలో భాగంగా డివి.రమణమూర్తి ఇక్కడికి అదనపు ఎస్పీ అడ్మిన్‌గా బదిలీపై వచ్చిన విషయం విధితమే. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అడ్మిన్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గురుకులాల్లో అదనపు సీట్లకు ఆమోదం

## -కన్వీనర్ అంగడి మురళీకృష్ణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాలు/అంబేద్కర్ గురుకులాలలో 5 నుంచి 8వ తరగతులలో సెక్షన్‌కు 05 చొప్పున తరగతికి 90 మించకుండా 183 అదనపు సీట్లకు, ఎపిఎస్‌డబ్ల్యూఆర్‌ఇఐ సొసైటీ సెక్రెటరీ ఆమోదం తెలి పినట్లు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ ఎ.మురళీ కృష్ణ గురువారం ప్రకటన లో తెలిపారు. 5వ తరగతి అదనపు సీట్లను బిఆర్ఎజిసిఇటి-2024లోని మెరిట్ విద్యార్థులతో భర్తీ చేస్తామన్నారు. 6 నుంచి 8వ తరగతి అదనపు సీట్లను ప్రవేశ పరీక్ష నిర్వహించి, ఆ పరీక్షలోని మెరిట్ విదా ్యర్థులతో అదనపు సీట్లు భర్తీ చేస్తామన్నారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాలలో 5 నుంచి 8వ తరగతులకు కూడా అదనపు సీట్ల కోసం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదం లభించిన వెంటనే అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాలలో 6 నుంచి 8వ తరగతి అదనపు సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వ హించి అదనపు సీట్లను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. సీట్ల కేటాయింపు మెరిట్ ఆధారంగా జరుగుతుందని, కాబట్టే ఎటువంటి ఇతర మధ్య వర్తులను ఆశ్రయించవద్దని, ప్రతి విషయాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు.